క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



గంగవరంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సత్యసులోచన

గంగవరం: స్థానిక ఆశ్రమ పాఠశాలతో పాటు పలు ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సత్య సులోచన సోమవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లును ఆమె సమీక్షించారు. సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఆమె వెంట ఆర్ఐ జిలానీభాషా, సెక్టోరియల్ ఆఫీసర్ కె.విశ్వనాథ్, హెచ్ఎం ఝాన్సీహేన్సన్, వీఆర్వో రవికుమార్ ఉన్నా రు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ పార్టీల నేతల ఫ్లెక్సీలు, బోర్డులు తొలగించాలని సంబంధిత సిబ్బందిని తహసీల్దార్ ఆదేశించారు.

ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చర్యలు



విగ్రహాన్ని పరదాతో కప్పుతున్న సిబ్బంది

ముంచంగిపుట్టు: మండలంలో రాజకీయ నేతల ఫ్లెక్సీలు, బ్యానర్లు వెంటనే తొలగించా లని తహసీల్దార్ రఫీ జాన్ ఆదేశించారు. మండల కేంద్రంలో సోమవారం రాజకీయ నేతల ఫ్లెక్సీలు తొలగించడంతో పాటు నేతల విగ్రహాలకు పరదాలు వేసి కప్పి వేశారు. పార్టీల జెండాలను పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది తొలగించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అన్ని పార్టీల నేతలు, ఉద్యోగులు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని, ఉల్లంఘిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పబ్లిక్ ప్రాంతాలు, రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధుల బ్యానర్లు, ఫ్లెక్సీలు ఉండకూదన్నారు. ఆర్ఐ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి గోపి, వీఆర్వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ తనూజరాణి



ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, చెట్టి వినయ్ దంపతులు

సాక్షి, పాడేరు: జిల్లాలోని వైఎస్సార్‌సీపీ నేతలు, ప్రజాప్రతినిధులను అరకులోయ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గుమ్మా తనూజరాణి,వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్‌లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు.ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు,ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబులను వారు వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసారు.దుశ్శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు నాయకులు ఉన్నారు.

220 మందికి కంటి వైద్య పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

చింతపల్లి రూరల్: లోతుగెడ్డ, లంబసింగి పీహెచ్‌సీల్లో సోమవారం అంధత్వ నివారణ సంస్థ, అనిల్ నీరుకొండ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 220 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసినట్టు జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి విశ్వేశ్వరనాయుడు చెప్పారు. ఇందులో 50 మంది శస్త్ర చికిత్స అవసరమున్నట్టు వైద్యులు నిర్ధారించినట్టు తెలిపారు.

తిరునాళ్లకు ఏర్పాట్లు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి గ్రామ దేవత శ్రీనూకాలమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లు సోమవారం ప్రారంభమయ్యాయి. ఇటీవల గ్రామస్తుల సహకారంతో ఆలయాన్ని పునర్నిర్మాంచార్లు, జాతర మహోత్సవాలను ప్రకటించిన నేపథ్యంలో సోమవారం ఒక్కరోజు రైతులు పనులకు వెళ్లవద్దని దండోరా వేయించారు. ఏప్రిల్ 6, 7, 8 తేదీల్లో అమ్మవారి తిరునాళ్లు వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



హుకుంపేటలో పరీక్షకు హాజరైన విద్యార్థులు



చింతపల్లి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు



జీకే వీధిలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ అప్పలనాయుడు, ఎస్ఐ అప్పలసూరి



రంపచోడవరంలో పరీక్ష కేంద్రానికి వెళ్తున్న విద్యార్థులు



ముసుళ్ళకుంట పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్ చలపతిరావు

ప్రశాంతంగా 'పది' పరీక్షలు



అడ్డతీగల పరీక్ష కేంద్రం వద్ద తహసీల్దార్ నాగమణి, ఎంఈవో శ్రీనివాస్

- పరీక్ష కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు
- సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు
- అధికారుల పర్యవేక్షణ

ముంచంగిపుట్టు: జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పోలీసుశాఖ, విద్యా శాఖ అధికారులు విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. హాల్‌టిక్కెట్లు పరిశీలన తరువాత విద్యార్థులను పరీక్ష హాల్లోకి అనుమతించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు పరీక్ష కేంద్రాల్లో తాగునీటి సదుపాయం మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలతో పాటు వైద్య శిబిరాలు ఏర్పాటుచేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటుచేశారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించారు. సెంటర్ పరిధిలోని 144 సెక్షన్ అమలుచేశారు. పరీక్ష కేంద్రాలను ఎంఈవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు సందర్శించి, పరీక్ష నిర్వహణను పరిశీలించారు.

ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో మొదటి రోజు 455 మంది 423 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈవో కృష్ణమూర్తి చెప్పారు.

హుకుంపేట: మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 676 మందికి గాను 657 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈవో చెల్లయ్య చెప్పారు. హుకుంపేట పరీక్ష కేంద్రంలో డీఈవో బ్రహ్మాజీ పర్యవేక్షించినట్టు తెలిపారు.

పెదబయలు: మండలంలోని మూడు కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 603 మందికి గాను 592 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్టు ఎంఈవో కృష్ణమూర్తి చెప్పారు.

చింతపల్లిరూరల్: మండలంలోని మూడు కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 600 మందికి గాను 556 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈవో వి.ప్రసాద్ తెలిపారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో నాలుగు సెంటర్లలో నిర్వహించిన పరీక్షకు 553 మందికి గాను 532 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈవో బాబూరావు పడాల్ చెప్పారు.

సీలేరు: సీలేరులోని మూడు కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 133 మందికి 132 మంది విద్యార్థులు హాజరైనట్టు అధికారులు చెప్పారు.

గూడెంకొత్తవీధి: స్థానిక గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్టు అధికారులు తెలిపారు.

రంపచోడవరం: రంపచోడవరంలోని మూడు కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 744 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్టు ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు చెప్పారు.

అడ్డతీగల: అడ్డతీగలలోని రెండు సెంటర్లలో నిర్వహించిన పరీక్షకు 395 మందికి గాను 387 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈవో పి.శ్రీనివాస్ చెప్పారు.

మారేడుమిల్లి: మండలంలోని రెండు సెంటర్లలో జరిగిన పరీక్షకు 338 మంది విద్యార్థులు హాజరైనట్టు అధికారులు చెప్పారు.

మోతుగూడెం: స్థానిక ఏపీ జెన్‌కో డీఏవీ పాఠశాలలో నిర్వహించిన పరీక్షకు మొత్తం 40 మంది పరీక్ష రాసినట్టు చీఫ్ సూపరింటెండెంట్ టి.ఆదయ్య, శాఖాధికారి కె.నాగరాజు తెలిపారు.

ఎటపాక: మండలంలోని రెండు కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 292 మందికి గాను 287 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్టు ఎంఈవో రాజులు తెలిపారు.

వీఆర్ పురం: మండలంలోని రెండు కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 305 మందికి గాను 303 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్టు ఎంఈవో లక్ష్మీనారాయణ తెలిపారు.

రాజవొమ్మంగి: మండలంలోని నాలుగు కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 451 మందికి గాను 440 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈవో సూరయ్యారెడ్డి చెప్పారు.

వై.రామవరం: మండల కేంద్రంలో నిర్వహించిన పరీక్షకు 179 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈవో తాతబ్బాయిదొర చెప్పారు.

గంగవరం: మండల కేంద్రంలో నిర్వహించిన పరీక్షకు 320 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈవో మల్లేశ్వరరావు చెప్పారు.



మారేడుమిల్లి ఏపీఆర్ పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

చింతూరు: మండలంలోని రెండు కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 474 మందికి గాను 466 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈవో లక్ష్మీనారాయణ చెప్పారు.

దేవీపట్నం: ముసుళ్లకుంట గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో 196 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్టు అధికారులు తెలిపారు.



మోతుగూడెంలో పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల హాల్‌టికెట్లు తనిఖీ చేస్తున్న సిబ్బంది



గొరిదేవిపేట పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు



వీఆర్ పురం జెడ్పీహెచ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్



యార్లగడ్డ పరీక్షా కేంద్రం బయట విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ సంతోష్‌కుమార్



గంగవరం పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సత్య సులోచన



పాడేరులోని పాఠశాలలో పరీక్ష గదుల వివరాలను పరిశీలిస్తున్న విద్యార్థులు





జి.మాడుగుల, ముంచంగిపుట్టు ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



హుకుంపేటలో నేతలతో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం



లింబగుడలో గ్రామస్తులతో నాయకులు కిరణ్, అప్పాలు, లక్ష్మణ్ తదితరులు



చింతపల్లిలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య



గసభలో గ్రామస్తులతో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు తదితరులు

హుకుంపేట: రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల కేంద్రంలో ఆయన సోమవారం పర్యటించారు. అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం, స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేందుకు అభ్యర్థించాలన్నారు. అనంతరం గూడ గ్రామంలో పర్యటించి, అనారోగ్యంతో బాధపడుతున్న నాయకుడు, వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు ఒంటుబు శామ్యూల్‌ను పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండల రావు, సర్పంచ్ వెంకటపూర్ణిమ, సన్నిబాబు, నాయకులు చిన్నబ్బి, కోటిబాబు, రాజారావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల జీవితాల్లో వెలుగులు

మండలంలోని తడిగిరి గ్రామంలో అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం పర్యటించారు. గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని, అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి అన్ని వర్గాలను ఆదుకున్నారన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలకు నమ్మవద్దన్నారు.రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు భీమలింగేశ్వరరావు, నాయకులు సదాశివరాజు, మత్స్యలింగం, రాంబాబు ,శ్రీను, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మండలంలోని పెదలబుడు పంచాయతీ లింబగుడ, గాడుగుడ, పిట్టమామిడి, బిస్టుంగుడ, గాడుగడ, కురడగుడ గ్రామాల్లో పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం గెలుపునకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. గ్రామల్లో విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. జగనన్న పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్తులకు తెలియజేయాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కుట్ర రాజకీయాలను వివరించాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యులు శత్రుగున్, రాంచందర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, నాయకులు రామ్మూర్తి, నర్సింగ్, పూర్ణ, అప్పలస్వామి, గురుమూర్తి, మోహన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ(అరకులోయటౌన్): మండలంలోని తూటంగి, గసభ పంచాయతీల్లో సోమవారం నిర్వహించిన మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం గెలుపునకు ఓటర్లు ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్‌లు నొక్కాలని పిలుపునిచ్చారు.

అరకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి, జగనన్నకు గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు. జగనన్నను మళ్లీ సీఎం చేసేందుకు అందరూ వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. ఎంపీటీసీ బురిడి రామారావు, పీఏసీఎస్ చైర్మన్ గొల్లోరి మొద్దు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, పార్టీ కోశాధికారి సింహాచలం, నాయకులు సుమన్, నరేష్, బలరాం, తీసు, సద్దు, రాంచదర్, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: ప్రతి నాయకుడు, కార్యకర్త వైఎస్సార్‌సీపీ పార్టీ విజయం దిశగా అడుగులు ముందుకు వేయాలని జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మండల కేంద్రంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని ప్రతి ఇంటికి తిరిగి వివరించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేసి జగనన్నను మళ్లి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలుపించుకోవాలని, ఇందుకోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, ఎంపీటీసీ సభ్యులు మీనాకుమారి, తాంబేలు మోహనరావు, పోట్టిక లోవరాజు, నాయకులు సింహచలం, కృష్ణారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాళ్ల బాధ్యతల స్వీకరణ



ప్రిన్సిపాల్‌ను అభినందిస్తున్న కళాశాల సిబ్బంది



నూతన ప్రిన్సిపాల్ శంకరరావును సత్కరిస్తున్న సిబ్బంది

మారేడుమిల్లి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా పి.కర్ణరావు సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తు పదోన్నతిపై ఇక్కడకు ప్రిన్సిపాల్‌గా వచ్చారు. బాధ్యతలు స్వీకరించి న ఆయనకు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

సీలేరు: సీలేరు జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్‌గా వి.శంకరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్‌పాల్‌గా చేశారు. ఇటీవల ఇంటర్ బోర్డ్ పదోన్నతులు ఇవ్వడంతో సీలేరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

భూసార పరీక్షలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

చింతూరు: వ్యవసాయ సాంకేతిక నిర్వహణ ఏజెన్సీ(ఏటీఎంఏ)పీడీ జ్యోతిర్మయి ఆధ్వర్యంలో లక్కవరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు సోమవారం భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటల దిగుబడి పెంచడంలో భూసార మట్టి నమూనా పరీక్షలు ఎంతో కీలకమైనవన్నారు. భూసార పరీక్షలతో మట్టిలోని పోషక విలువలు, భూ సమస్యలు ఉంటే తెలుసుకోవచ్చన్నారు. చెట్టునీడన, పొలం గట్ల వద్ద, పెంట కుప్పల వద్ద మట్టి నమూనా సేకరించవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులకు పొలాల్లో క్షేత్ర ప్రదర్శన చేయించారు. నిర్దేశించిన 50 మట్టి నమూనాలను విద్యార్థుల సహకారంతో గ్రామ వ్యవసాయ సహాయకులు సేకరించేలా ఒక ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఇందు లో 25 మట్టి నమూనాలను స్కూల్ నందు పరీక్షించి రైతులకు అందజేస్తామన్నారు.ఏవోలు సరళ, డి.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కె.స్వామి, ఉపాధ్యాయులు తమ్మయ్య, మండల, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామికి నూతన వస్త్రాలు



స్వామి వారి ఆలయానికి నూతన వస్త్రాలను అందజేస్తున్న దృశ్యం

అడ్డతీగల: అడ్డతీగల మండలం ధాన్యంపాలెం పంచాయతీలోని శెట్టిపల్లిలో వేంచేసిన లక్ష్మీనరసింహ స్వామి వారికి అడ్డతీగలలోని పవనగిరి క్షేత్రం నుంచి నూతన వస్త్రాలను సోమవారం అందజేశారు. ఈ మేరకు పవనగిరి క్షేత్రంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో శెట్టిపల్లికి చెందిన ఆలయ కమిటీ నిర్వాహకులకు పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు వెంకటరామయ్య భార్య విజయలక్ష్మి నూతన వస్త్రాలను సమర్పించారు. ఏటా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జాతరకు పవనగిరి క్షేత్రం నుంచి నూతన వస్త్రాలు అందజేయడం ఆనవాయితీ అని విజయలక్ష్మి చెప్పారు.ఇందులో భాగంగానే నూతన వస్త్రాలు సమర్పించినట్టు చెప్పారు.

పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు పెన్నులు, ప్లాంకులు అందజేస్తున్న ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్



ఎస్టీ కమిషన్ సభ్యురాలు రామలక్ష్మి

మారేడుమిల్లి : పదోవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్ కోరారు.మండంలోని తాడేపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాలను ఆయన సోమ వారం సందర్శించి పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు గురించి పలు సూచనలు, సలహాలు చేశారు. కష్టపడి చదివి ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం విద్యార్థుల కు పెన్నులు, ప్లాంకులు, జామెంట్రీ బాక్స్, పెన్సిళ్లు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. హెచ్ఎం టి.రాజుబాబు, ఉపాధ్యాయులు అబ్బాయిదొర పాల్గొన్నారు.

అనంతగిరి: గిరిజన విద్యార్థులకు మరింత ప్రోత్సహించాలని ఉద్దేశంతో ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురా లు కొర్రా రామలక్ష్మి సోమవారం తెలిపారు. అనంతగిరి, అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లో ప్రభు త్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.5 వేల నగదు అందజేయనున్నట్టు చెప్పారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.